# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

**(UGC - AUTONOMOUS)**

**Report on**

## Guest Lecture on Designing Software for Scale

**Organized by Dept of CSE -MITS**

**Under TEQIP - II**

**04 January 2017**






**Report Submitted by: Dr P V Venkateswara Rao, Senior Assistant Professor, Dept of Computer Science & Engineering, MITS**

A guest lecture on Skills Mentoring was delivered by **Mr R Sudheer Babu, Technical Manager- Amazon, Seattle Washington , USA** for third year CSE students.

The main objective of the lecture was to:

- Bring Self- Awareness among all the Computer Science & Engineering students to make them align with the view of THINK BIG and MAKE IT HAPPEN in the present world Information & Communication Technology world.
- Mentor all the students to focus on "**Creativity and Innovation**" and start thinking of building confidence to step into Product based companies / Innovative companies / Best Places to work for companies. This is to encourage students and faculty members to give all the required support to students, who have been scoring excellent marks right from SSC, HSC and throughout Engineering courses.
- To conduct the Guest Lecture program in such a way that engineering students learn technology, innovation, entrepreneurship and soft skills in an interactive way rather than serious one-way lecture based classes.

Also, to make all the engineering students understand the importance of attitude, confidence, time management, responsibilities towards their family, institution and society

**.Paper Clips:**



## డిజైనింగ్ సాఫ్ట్ వేర్ పై గెస్ట్ లెక్చర్ నిర్వహించిన మిట్స్ యానమాన్యం

**కురబలకోట న్యూస్:** మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగమువారు బి.టెక్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు డిసైనింగ్ సాఫ్ట్‌వేర ఫర్ స్కేల్ అను అంశంపై గెస్ట్ లెక్చర్‌ను నిర్వంహించినారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్‌పర్సన్‌గా ఆర్.సుదీర్‌బాబు, టెక్నికల్‌మేనేజర్, అమేజాన్ కంపెనీ(ఆన్‌లైన్ వస్తుకొనుగోలు కంపెనీ), వాషింగ్‌టన్, యూనెటెట్‌స్టేట్స్ ఆఫ్ అమెరికా(యు.యస్.ఎ) మాట్లాడుతూ ముఖ్యంగా కంప్యూటర్‌సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ తయారీపై ఎక్కువగా అవగాహన పెంచుకోవాలి. ఇంతకుముందున్న డిజైనింగ్‌కు ప్రస్తుతం వున్న డిజైనింగ్‌కు చాలా వ్యత్యాసం మరియు ఆడిజైనింగ్ వాడే సాఫ్ట్‌వేర్‌ల్యాంగ్‌లీజ్‌లో ఎంతో మార్పు వచ్చాయని ఆయన తెలిపారు. అమెజాన్ కంపెనీలో ముందు వినియోగదారులు కంప్యూటర్‌లో వెబ్‌సైట్‌కు వెళ్లి వస్తుకోనుగోలు చేసేవారు. ఒక సెకనుకు 500 వస్తువులకు పైనే ప్రపంచ వ్యాప్తంగా కొనుగోలు చేస్తున్నారని, ఇప్పుడు అమేజాన్ జి.ఒ అను యాప్‌ద్వారా కూడా అమెజాన్ వారు ముందుకువచ్చారని, ఈ విదంగానే ప్రతి కంపెనీవారు కూడా దినాదినాకి అభివృద్ధి చేసుకొంటున్నారని, ఆవిధంగా విద్యార్థులు వారి భవిష్యత్తుకు కావలసిన అంసాలను దృష్టిలోవుంచుకుని చదవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్.శ్రీదేవి, కోఆర్డినేటర్ డాక్టర్ పి.వి.వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చర్ నిర్వహిస్తున్న అధ్యాపకుడు

# ప్రతి విద్యార్థి నైపుణ్యాలను ప్రదర్శించాలి

**కురబలకోట:** ప్రతి విద్యార్థి నైపుణ్యాలను ప్రదర్శించి కొత్త సాఫ్ట్‌వేర్లను రూపొందించాలని యుఎస్‌ఏ అమెజాన్ కంపెనీ టెక్నికల్ మేనేజర్ సుధీర్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సీఎస్‌ఈ తృతీయ సంవత్సరానికి విద్యార్థులకు డిజైనింగ్ సాఫ్ట్‌వేర్ ఫర్ కేల్ అనే అంశంపై వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎస్‌ఈ విద్యార్థులు ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ తయారీపై ఎక్కువగా అవగాహన పెంచుకోవాలన్నారు. కొత్త సాఫ్ట్‌వేర్ల రూపకల్పనకు సిద్ధం కావాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాఫ్ట్‌వేర్ రంగాల్లో అనేక రకాల లావాదేవీలు జరుగుతున్నాయని వీటికి తగ్గట్టుగా సాఫ్ట్‌వేర్ రూపొందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న టెక్నికల్ మేనేజర్ సుధీర్‌బాబు

ఆంధ్రజ్యోతి Thu, 05 January 2017
epaper.andhrajyothy.com//c/15870147

# 'డిజైనింగ్ సాఫ్ట్‌వేర్ ఫర్ స్కేల్'పై గెస్ట్ లెక్చర్



**విశాలాంధ్ర- కురబలకోట :** 'డిజైనింగ్ సాఫ్ట్‌వేర్ ఫర్ స్కేల్' అంశంపై మిట్స్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం బిటెక్ 3వ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు గెస్ట్ లెక్చర్‌ను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రీసోర్స్‌పర్సన్‌గా అమేజాన్ కంపెనీ టెక్నికల్ మేనేజర్ ఆర్.సుధీర్‌బాబు మాట్లాడుతూ కంప్యూటర్స్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ తయారీపై ఎక్కువ అవగాహన పెంచుకోవాలన్నారు. ఇంతకు ముందు ఉన్న డిజైనింగ్‌కు ప్రస్తుత డిజైనింగ్‌కు చాలా వ్యత్యాసాలు, సాఫ్ట్‌వేర్ లాంగ్వేజ్‌లో అనేక మార్పులు వచ్చా యన్నారు. సాఫ్ట్‌వేర్ తయారీలో ఇంజనీర్లు ఎంతో ఆలోచించి కొత్త పద్ధతిలో తయారు చేసేవారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సాఫ్ట్‌వేర్ తయారీ లాంగ్వేజస్‌లో కష్టం లేకుండా తెలివి తేటలపైనే సాఫ్ట్‌వేర్ తయారు చేసేలా మనకు అందుబాటులో ఉన్నాయన్నారు. డిజైన్ చేసేటప్పుడు ప్రతి విద్యార్థి తాము తయారు చేసే సాఫ్ట్‌వేర్‌లో సూత్రాలను ఒక పోగ్రామ్‌కు సంబంధం డిజైన్ సంబంధించిన అవసరాలను దృష్టిలో ఉంచుకొని పోగ్రామ్‌ను తయారు చేసేలా విద్యార్థులు ఆలోచనా విధానాలను మలుచుకోవాలన్నారు. అమేజాన్ కంపెనీలో ముందు వినియోగదారులు కంప్యూటర్‌లో వెబ్‌సైట్‌కు వెళ్లి వస్తువులు కొనేవారని ఒక సెకన్‌కు 500లకుపైనే ప్రపంచ వ్యాప్తంగా కొనుగోలు చేస్తున్నారని ఇప్పుడు అమేజాన్ టో అనే యాప్‌ద్వారా కూడా అమేజాన్ వారు ముందుకు వచ్చారని ప్రతి కంపెనీ కూడా దిన దినాభివృద్ధి చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి, కోఆర్డినేటర్ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.